


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

మంగళవారం | 02 డిసెంబరు 2025

పేజీలు 8




గ్రామ సచివాలయ భవనం, సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా నిరుపేద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేస్తున్నామని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. సోమవారం నంద్యాల మండలం భీమవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ రాజకుమారితో కలిసి ఆయన పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతినెల 1వ తేదీన లబ్ధిదారులందరికీ పింఛన్లు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తోందన్నారు.

మిగతా 2లో

## నిరుపేదలకు భరోసా

# ఎన్‌టిఆర్ పెన్షన్

- రాష్ట్ర న్యాయ శాఖ మంత్రి ఫరూక్,నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా
- ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి ,కలెక్టర్
- భీమవరంలో సచివాలయ భవనం,సీసీ రోడ్లు ప్రారంభం



ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

## జిల్లాలో అర్హులైన 2,37,733 మందికి

# 104.32 కోట్ల పెన్షన్లు పంపిణీ

➲ కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఏ.సిరి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద డిసెంబర్ మాసంలో జిల్లాలో అర్హులైన 2,37,733 మందికి పెన్షన్ లబ్ధిదారులకు రూ.104. 32కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి పేర్కొన్నారు. సోమవారం పెన్షన్ల పంపిణీలో భాగంగా నగరంలోని కృష్ణనగర్‌లో ఉరుకుంద, వడ్డే నాగరాజులకు వికలాంగుల పెన్షన్, పుల్లమ్మ, చిన్న హుస్సేన్‌లకు వృద్ధాప్య పెన్షన్, వసుంధర, లక్ష్మీదేవిలకు వితంతువు పెన్షన్‌లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా పెన్షన్‌లను లబ్దిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని కలెక్టర్ లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. సొంతంగా ఇళ్లు లేకపోతే ఇంటి కొరకు ఏమైనా దరఖాస్తు చేసుకున్నారా.. నీటి సమస్య ఏమైనా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్లను పంపిణీ చేస్తున్న కలెక్టర్ సిరి

## ఏసీబి వలలో వీఆర్ఓ

- రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగితో వి.ఆర్.ఓ రూ.40 వేలు లంచం డిమాండ్
- నిఘా వేసి పట్టుకున్న ఏసీబీ అధికారులు



ఏసిబి దాడుల్లో చిక్కిన విఆర్ఓ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** దేవనకొండ మండల పరిధిలోని నల్లచెలిమల విఆర్ఓ ఆశోక్ కుమార్ ఏసిబి దాడుల్లో పట్టుబడ్డాడు. చందోలి గ్రామానికి చెందిన రిటైర్డు ఆర్మీ జవాన్ శివ కుమార్ తన తల్లి పేరు మీద ఉన్న వారసత్వ భూమిని తన పేరు మీద మార్చుకునేందుకు విఆర్ఓఆశోక్‌కుమార్‌ను సంప్రదించగా, రూ.40వేలు లంఛం డిమాండ్ చేయడంతో తాను అంత ఇవ్వలేను తగ్గించుకొని చెప్పండని బ్రతిమాలాడినా విఆర్ఓ ఆశోక్ కుమార్ రూ.40వేలు ఖచ్చితంగా ఇవ్వాలని తేల్చి చెప్పడంతో బాధితుడు

మిగతా 2లో

# క్షుద్రపూజల పేరిట రూ.3కోట్లు మోసం

- బైచిగేరి దుర్గాసింగ్ బాబా.. బయటపడిన భాగోతం - బైచిగేరిలో భారీ ఛీటింగ్

**ఆదోని, మేజర్ న్యూస్:** కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన దుర్గా సింగ్ దొంగ బాబా చేతిలో వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం నివాసి దంపతులు రూ.కోట్లు కోల్పోయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. క్షుద్ర పూజలు, నిధి తవ్వకం అమ్మవారి విగ్రహం రూ.కోట్లు విలువ పలుకుతుందని నమ్మబలికి బాబా రూ. 3. 5కోట్లు

మిగతా 2లో



క్షుద్రపూజలకు ఉపయోగించిన సామాగ్రిన్ని చూపుతున్న బాధితులు

# నిరసనలతో దద్దరిల్లిన ఆదోని




ర్యాలీగా బయల్దేరిన గ్రామాల ప్రజలు

- 16 గ్రామాల ప్రజల భారీ ర్యాలీ
- పెద్దహరివాణం మండలం వద్దు.. ఆదోని ముద్దు నినాదాలు
- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రామాల ప్రజల నిరసన

**ఆదోని, మేజర్ న్యూస్ :** పెద్దహరివాణం మండలం వద్దు.. ఆదోని ముద్దు అంటూ నినాదాలతో 16 గ్రామీణ ప్రజలు ఏకమయ్యారు. అధికారుల నిర్ణయాలను తప్పుపడుతూ, ప్రభుత్వానికి

మిగతా 2లో

## పేద ప్రజల సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పేదల పాలిట వరం
- అర్హులందరికీ పెన్షన్లు పంపిణీ చేస్తాం
- రాష్ట్ర రోడ్లు,భవనాలు,పెట్టుబడుల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** అర్హులందరికీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సౌదరుదిన్నె గ్రామంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు మంత్రి బీసీ పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టుతున్న పింఛన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేల వరకు పెంచి లబ్ధిదారులకు 1వ తేదీననే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు.

మిగతా 2లో



రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసీ

# నిరుపేదలకు భరోసా ఎన్‌టిఆర్ పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ రాజకుమారి లబ్ధిదారులతో మాట్లాడుతూ వారికి పింఛన్లు సమయానికి అందుతున్నాయా పంపిణీ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగారు. పింఛన్ మంజూరు కాలేదని బాధతో విన్నవించిన ఒక మానసిక వికలాంగుడి దరఖాస్తును స్వీకరించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పెన్షన్లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు అనేక కుటుంబాలకు ఇది జీవనాధారంగా మారిందన్నారు. అనంతరం మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి భీమవరం గ్రామంలో రూ.40లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని అలాగే రూ.7లక్షల ఖర్చుతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. నూతన భవనం ద్వారా భీమవరం ప్రజలకు మెరుగైన పరిపాలన వేగంగా సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.

# ఏసీబీ వలలో విఆర్ఓ

(మొదటి పేజీ తరువాయి)



విఆర్ఓను విచారిస్తున్న ఏసిబి అధికారులు

శివకుమార్ ఏసిబి అధికారులు ఆశ్రయించాడు. కర్నూలు ఏసిబి డిఎస్పీ సోమన్న నేతృత్వంలో ఏసిబి అధికారులు పథకం ప్రకారం కాపు కాచి నాలుగుస్తంభాల మండపం వద్ద ఉన్న డాక్యుమెంట్ రైటర్ దుకాణరలో రూ.40వేలు లంచం తీసుకుంటుండగా, విఆర్ఓ మధ్యవర్తి జయరాముడును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ సోమన్న మాట్లాడుతూ, విఆర్ఓఆశోక్ చందోలి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగిని రూ.40వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపారు. మమ్మల్ని ఆశ్రయించడంతో దేవనకొండ నుండి నిఘా వేసి పత్తికొండ రైటర్‌దుకాణంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు డిఎస్పీ సోమన్న తెలిపారు. ఇంకా విచారణ జరుపుతున్నామని పట్టుపడ్డ విఆర్ఓపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఏసిబి డిఎస్పీ సోమన్న విలేకరులకు తెలిపారు.

# నిరసనలతో దద్దరిల్లిన ఆదోని

(మొదటి పేజీ తరువాయి)



సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన గ్రామాల ప్రజలు

వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చాగి, తదితర గ్రామాలను 30కి.మీ., దూరంలో ఉన్న పెద్దహరివాణం మండలంలో కలవడం సరికాదన్నారు. సోమవారం 16 గ్రామాల ప్రజలు కలిసి చేసిన నిరసనలు, ర్యాలీలతో పట్టణం ఉద్రిక్తంగా మారిపోయింది. పెద్దహరివాణం మండలంలో గ్రామాలను చేర్చే ప్రభుత్వం ప్రతిపాదనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు భారీ ఎత్తున ర్యాలీగా బయల్దేరి సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. భీమాస్ నుంచి వేలాది మంది ఒకేసారి నినాదాలు చేస్తూ, ర్యాలీగా తరలి రావడంతో ఆదోని పట్టణం మొత్తం నిరసన ఊపిరితో మార్మోగింది. ప్రతి పాదిత మార్పుల వలన గ్రామ ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహించిన ఢణాపురం, నారాయణపురం, చాగి తదితర గ్రామాల ప్రజలు పెద్దహరివాణం మండలం వద్దు... ఆదోని ముద్దు నినాదాలు చేశారు. 30కి.మీ., దూరంలో ఉన్న పెద్దహరివాణం మండలంలో తమ గ్రామాలను కలపడం సౌలభ్యం పేరుతో జరుగుతున్న అన్యాయమని నిరసనకారులు తెలిపారు. అధికారుల తాజా నిర్ణయాలు గ్రామీణ ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆదోని పరిధిలోనే కొనసాగించాలని, కొత్తగా ప్రతిపాదిస్తున్న మండల విభజనను పూర్తిగా ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ప్రజలు తమ డిమాండ్లను స్పష్టంగా తెలుపుతూ, నిర్ణయాన్ని మార్చే వరకు పోరాటం కొనసాగుతుందంటూ హెచ్చరించారు. నిరసనలో పలు గ్రామాల పెద్దలు, యువత, మహిళలు భారీగా పాల్గొన్నారు.

# కుక్క అడ్డు రావడంతో.. కారు బోల్తా



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మండలం సీరాలదొడ్డి క్రాసింగ్ సమీపంలో సోమవారం తెల్లవారుజామున కుక్క అడ్డు రావడంతో కారు బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. స్వల్ప గాయలతో బయట పడ్డ కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు.మహానంది నుండి కర్ణాటక లోకి సిరిగుప్ప కు వెళ్తుండగా ప్రమాదం.

# పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



లింగ వివక్షతపై అవగాహన కల్పిస్తున్న మంత్రి బీసీ



పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి

ఎన్ని ఇబ్బందులు ఉన్నా పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులై ఉంది రాని వారికి కూడా త్వరలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. అనంతరం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాల్లో రైతులకు రూ.7 వేలు ఇటీవల జమ చేయడం జరిగిందని అన్నారు. సబ్సిడీ కింద రైతులకు శనగ విత్తనాల పంపిణీ, ఆధునిక, సాంకేతిక వ్యవసాయ విధానాలకు సంబంధించి ఆధునిక వ్యవసాయ పని ముట్ల పంపిణీ, ఆధునిక, సాంకేతిక వ్యవసాయ మెలకువలు, డ్రిప్ సేద్యం ఆవస్యకతపై అన్నదాతలకు వివరించారు. అనంతరం లింగ అసమానతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మహిళా అభ్యున్నతి, సాధికారత సాధించేందుకు మహి ళలకు ఎన్నో పథకాలు చేపట్టడం జరుగుతుం దని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం, పొదుపు మహిళలకు స్త్రీ శక్తి నిధులు, తదితర పథకాలు ప్రవేశపెట్టి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మంచి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆధరిస్తారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. టీడీపీ నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు గువ్వల సుబ్బారెడ్డి, అమడాల మద్దిలేటి, సుబ్బారెడ్డి, రాజశేఖర్, అమర్‌నాథ్‌రెడ్డి, అధికారులు అర్అండ్‌బీ డీఈ రెడ్డి గోవిందు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షుద్రపూజల పేరిట రూ.3.5కోట్లు మోసం

(మొదటి పేజీ తరువాయి)



న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యేను ఆశ్రయించిన బాధితులు

దోచుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పెబ్బేరు గ్రామానికి చెందిన వెంకటయ్య – పద్మ దంపతులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న సమయంలో పరిచయస్తుల ద్వారా బైచిగేరి గ్రామంలోని దుర్గా సింగ్ బాబా విషయమై తెలిసి ఆయనను సంప్రదించారు. తమ సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన బాబా, వారి పొలంలో నిధి ఉన్నందునే అనారోగ్యం వస్తోందని భయపెట్టినట్లు సమాచారం. నిధిని బయటకు తీయాల్సి ఉంటుందని చెప్పి ప్రారంభంగా రూ.80లక్షలు వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు. ఇదిలా ఉండగా, క్షుద్ర పూజలు జరిపిన తరువాత పొలంలో తవ్వగా అమ్మవారి విగ్రహం దొరికిందని చూపించి మరింతగా నమ్మ బలికాడు. ఆ విగ్రహం వేల కోట్లు విలువైందని, మార్కెట్లో అమ్మిస్తే భారీ డబ్బు రాగలదని బాబా చెప్పినట్లు బాధితులు పేర్కొన్నారు. విగ్రహ విక్రయానికి ముందస్తుగా రూ.2.8కోట్లను ఇవ్వాలని బాబా ఒత్తిడి చేయడంతో, దంపతులు హైద్రాబాదులోని తమ ఆస్తులను విక్రయించి డబ్బు సర్ధుబాటు చేశారు. తరువాత విగ్రహం అమ్మాలని నాలుగు సార్లు డిల్లీకి తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. డిల్లీ లాడ్జ్‌లో బాధితులను ఉంచి, తాను కొనుగోలు దారులను కలుస్తున్నానని చెప్పి చివరకు ఏలాంటి డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు వారు ఆరోపించారు. తమకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు దంపతులు ఆదోని ఎమ్మెల్యేను ఆశ్రయించామన్నారు.

**అనారోగ్యానికి పరిష్కారం కోసం వెళ్ళి కోట్లు కోల్పోయిన దంపతులు – దుర్గా సింగ్ బాబా మోసపూరిత కథ :** తమ ఆరోగ్య సమస్యలకు మార్గం దొరుకుతుందన్న ఆశతో వనపర్తి జిల్లా పెబ్బేరు గ్రామానికి చెందిన వెంకటయ్య – పద్మ దంపతులు బైచిగేరి గ్రామంలోని దుర్గాసింగ్ బాబా వద్దకు చేరుకున్నారు. కానీ వారి ఆశలు ఓ దౌర్భాగ్యకర మోసానికి బలయ్యాయి. దేవుడు వచ్చి బాబాతో మాట్లాడినట్లు నమ్మించాడు. మీ పొలంలో నిధి ఉంది, విగ్రహం రూ.కోట్లు విలువైంది వంటి మాటలతో ఆకట్టుకున్న బాబా దంపతుల నుండి రెండో విడతగా రూ.2.8కోట్లకుపైగా తీసుకున్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి వేళ క్షుద్ర పూజలు, నిధి తవ్వకం, తప్పుడు విగ్రహం నాటకం.... ఇవన్నీ ముందే స్క్రిప్ట్ చేసిన ప్రణాళిక లో భాగమని బాధితులు తెలిపారు. విగ్రహం అమ్ముతానంటూ డిల్లీకి తీసుకెళ్ళి లాడ్జ్‌లో ఉంచి, చివరకు వారిని మోసగించాడని పేర్కొన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఆదోని ఎమ్మెల్యే పార్థసారధికి వివరించారు. వారి బాదను విన్న ఎమ్మెల్యే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి విచారణ ప్రారంభించేందుకు ఆదేశించారు.

## బైచిగేరి బాబా మోస జాలం

**– పూజల పేరుతో కోట్ల దోపిడి**

**– బాబా వెనుక ఇంకా పెద్ద నెట్ వర్క్ ఉందా..?**

**– పోలీసుల దర్యాప్తుకు రంగం సిద్ధం**

బైచిగేరి గ్రామానికి చెందిన దుర్గా సింగ్ బాబా పూజలు, నిధులు, విగ్రహాల పేరుతో దంపతులను మోసం చేసిన కేసు ఆదోని మండలంలో కలవరం రేపుతోంది. వనపర్తి జిల్లాకు చెందిన వెంకటయ్య – పద్మ దంపతులను లక్ష్యంగా చేసుకొని రూ.3.5కోట్లకుపైగా ఏగనామం పెట్టించాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాబా మోసపూరిత పద్దతి రకరకాల మూఢ నమ్మకాల ఉచ్చులతో నిండి ఉంది. పొలంలో నిధి ఉందని భయ పెట్టడం, నకిలీ విగ్రహం చూపించడం, రాత్రి పూజలు, డిల్లీ ట్రిప్ డ్రామా, విగ్రహం మార్కెట్లో రూ.కోట్లు విలువ ఉంటుందని నమ్మించడం బాధితుల వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు వెనుక మరింత పెద్ద నెట్ వర్క్ ఉండే అవకాశం ఉందని అధికార వర్గాలు చేబుతున్నాయి. బాధితుల ఫిర్యాదుపై స్పందించిన ఎమ్మెల్యే పార్థసారధి పోలీసులు త్వరితగతిన దర్యాప్తు చేసి నింధితుడిని అరెస్టు చేయాలని ఆదేశించారు.

# వాహనదారులు రోడ్డు ప్రమాణాలు పాటించాలి

**-మండలంలో ట్రాఫిక్ నియంత్రణ ర్యాలీ నిర్వహణ**

**-ప్రతి ప్రయాణికుడి సురక్షిత ప్రయాణమే లక్ష్యం.!**

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల ప్రజలు,వాహనదారులు సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా రోడ్డు ప్రమాణాలు పాటించాలని మండల ఎస్సైవేణుగోపాలరాజు పేర్కొన్నారు.సోమవారం మండలంలో రోడ్డు ప్రయాణం భద్రత పై ప్రయాణికులకు, వాహనదారులకు,ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని జెడ్పీ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం రోడ్డు ప్రమాణాలను పట్టించి,ప్రయాణికులకు, వాహనదారులకు,ప్రజలకు రోడ్డు ప్రమాదాలకు కారణం కాకూడదని,అందుకు వాహనదారులు పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోరాదని, పరిమితి మించి అధిక స్పీడ్ వెళ్లరాదని,తలకు రక్షణగా హెల్మెట్ తప్పనిసరి ధరించాలని సూచించారు.అదేవిదంగా మైనర్ బాలురకు ద్విచక్ర వాహనాలు నడిపే స్వేచ్ఛ ఇవ్వరాదని సూచించారు.వాహనారులు తప్పనిసరిగా వాహనం పేపర్స్ వాహనంలో భద్రంగా దాచుకోవాలని,అదికారుల తనిఖీలలో చూపించాలని,అదేవిదంగా వాహనదారులకు రోడ్డు ప్రమాణాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వేణుగోపాలరాజు హెచ్చరించారు.



# మీ భవిష్యత్తు కోసం .. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించండి

**★వైద్యవిద్యను పిపిపి విదానాలపై పోరాడాలి**
**★విద్యార్థుల ముఖాముఖిలో .. ఎర్రకోట రాజీవ్‌రెడ్డి**

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** కూటమి పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరంచేసే కుట్రలో బాగంగా పిపిపి విధానాలకు నాంది పలుకుతున్న నేమద్యంలో విద్యార్థులు అయిన మీరు మీ భవిష్యత్తును మీ చేతుల్లో ఉండేలా చేసుకునేందుకు పోరాటాలకు నాంది పనలకాలని ఎమ్మిగనూరు వైకాపా ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్‌రెడ్డి సూచించారు. ఎమ్మిగనూరులో వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షులు బలరాం యాదవ్, ప్రచార కమిటి అధ్యక్షులు చాంద్‌బాషాలు ఏర్పాటు చేసి పిపిపి విదానంపై అవగామన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మీ అమ్మ, నాన్నలు మీ భవిషత్తుకై ఎన్నో వ్యప్రయాసలు పడుతూ మిమ్ములను చదివిస్తుంటే కూటమి పాలకులు మీ చదువులను కార్పోట్ చేతుల్లోకి తీసుకెల్లి పేదలకు ఉచిత వైద్య విద్య ను అండకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించాలనే సంకల్పంతో నాడు మన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను సాదించి 7 కళాశాలలు నిర్మాణం చేపట్టి అందులో 5 వైద్య కళాశాలల్లో మీ లాంటి పేద


విద్యార్థులతో ఎర్రకోట రాజీవ్‌రెడ్డి

విద్యార్థులకు వైద విద్యను ఉచితంగా అందించడం జరిగిందని ఆయన సంకల్పానికి చంద్రబాబునాయుడు తూట్లు పొడిచి వైద్య విద్యను పేదలకు అందని ద్రాక్షగా మార్చే కుట్రలు చేపడుతున్న విషయం గ్రహించి పోరాటాలకు సన్నదం కావాలన్నారు. మీ తరుపున జగనన్న ఆదేశాల మేరకు నేను వెంట ఉండి ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని భరోసాని అందించారు. మీరు ఓ సంతకానికి నాంది పలకండి అదే మీ చేతుల్లోకి వైద్యవిద ఉచితంగా అందించేందుకు కూటమి పాలకులు దిగివచ్చేలా చెయ్యలన్నారు. ఈకార్యక్రమంలో వైకాపా యువజన నాయకులు, పాల్గొన్నారు.

# జీవామృతంతోపంటల సాగు చేద్దాం.. అధిక దిగుబడులు సాధిద్దాం

**-ఎకరంన్నర పొలంలో బంతిపూలు, వంగా టమోటా,మిరప, అలసంద, దోస, చిక్కుడు,వివిధ రకాల పంటలు సాగు..**
**-మునగ,అవిశ చెట్టు, బొప్పాయి,నిమ్మ, జామా సపోటా లాంటి పంటలు సాగు**







**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** రసాయనక, క్రిమిసంహారిక, ఇతర కాంప్లెక్స్ ఎరువులు వాడి భూమి లవణాలు తగ్గిపోతున్న తరుణ ంలో రైతులకు జీవామృతం తో క్రిమిసంహా రిక మందులు వేయకుండా అధిక దిగుబడులు సాధించవచ్చని ఇండో గ్లోబుల్ ఆదారిత లర్నింగ్ రీసెర్చ్, సెంటర్ రైతు సైంటిస్ట్ బేతం ఓబయ్య తెలిపారు. బీఎస్సీ అగ్రికల్చర్ చేసి తనకున్న ఎకరంన్నర పొలంలో ఎల్ షేప్‌లో గట్టుపై రకాల కూరగాయ పంటలు, పప్పు దినుసు పంట లు, మునగ, టెంకాయ, మామిడి, బొప్పా యి, నిమ్మ, సీని, సపోటా జామ చెట్ల నాటి జీవామృతం ఎరువుతో బిపిటి అనే దేశవాలి రకం వరి పంటను సాగు చేసి రైతులకు ఆదర్శంగానిలిచారు. ఈ సందర్భంగా రైతు సైంటిస్ట్ ఓబయ్య మాట్లాడుతూ రైతులు ఎలాంటి క్రిమిసంహారిక, రసాయనిక, ఎరు వులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన ప్రకృతి వ్యవసాయం చేసి ఓబయ్య ఆదర్శంగా నిలిచారు. జీవామృతం ఆవుపేడ, ఆవు మూత్రము,బెల్లము, శనగపిండి,పుట్టమన్ను తో మిశ్రమం కలిపి 15 రోజులకు ఒకసారి పారే నీటిలో జీవామృతం కలిపితే, అధిక దిగుబడి వస్తుందన్నారు, ఎల్ షేప్ లో గట్టుపై అన్ని రకాల కూరగాయల పంటల తొ పాటు తీగజాతి చెట్ల జాతి సంబంధిం చిన పంటలు వేయడం వల్ల క్రీడా పీడా తెగులు ఏవి సంభవించమన్నారు. ఒకవేళ పురుగు వస్తే గట్టుపై వేసిన పంటల మీద పడుతుందన్నారు. అలాగున్నా పంటకు సస్యరక్షణ ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల వరదలు, తుఫాను వల్ల పంటలు మునిగిపోతే జీవామృతంతో సాగు చేసిన పంటలు ఏవి దెబ్బతిని లేదని రైతు సైంటిస్టు ఉభయ తెలిపారు.కావున రైతులందరూ జీవామృతంతో పంటలు సాగు చేసి అధిక దిగుబడి పొందాలని కోరారు.

# పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

**కోడుమూరు, మేజర్‌న్యూస్ :** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. కోడుమూరు మండల పరిధిలోని పాలకుర్తి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే దస్తగిరి ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి వెళుతూ అవ్వ,తాతలు, వికలాంగులు, లబ్దిదారులకు పెన్షన్ పంచుతూ వారి కళ్లల్లో ఆనందం చూశానన్నారు. ఇలా ప్రతి నెల పెన్షన్ పంపిణీ ఓ పండుగ వాతావరణంలో చేస్తున్న సిఎం చంద్ర బాబునాయుడుకి పెన్షన్ లబ్దిదారులు ధన్యవాదాఉలు తెలుపుతున్నా రన్నారు. ప్యాలకుర్తిలో కొత్తగా ముగ్గురికి వితంతు పెన్షన్లు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గం మొత్తం 37వితంతు పెన్షన్లు కొత్తగా వచ్చాయన్నారు. దేశం మొత్తం మీద పెన్షన్లు అధిక మొత్తంలో ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చెందుతుందన్నా రు. గ్రామంలో స్థానికులు డ్రైనేజీ సమస్య గురించి ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వినర్ రామకృష్ణారెడ్డి, ఎంపిడిఓ


లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్న ఎమ్మెల్యే దస్తగిరి

రాముడు,పాలకుర్తిటిడిపి నాయకులు రాఘవేంద్ర యాదవ్, విజయ్ యాదవ్, సీతారాముడు, మండల టిడిపి నాయకులు, రవీంద్రగౌడ్, బలరాం, ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు, లద్దగిరి పట్టె మధు, చిల్లబండ బాష అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే :-** కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ఉగాది వెంకటేశ్వర్లు(డీలర్) ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దస్తగిరి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.

# దివ్యాంగుల సర్టిఫికెట్ దరఖాస్తుకు సచివాలయంలో ఆన్‌లైన్‌ను ప్రారంభించాలి

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :**

వికలాంగ విద్యార్థులు సచివాలయంలో సర్టిఫికేట్లను సచివాలయంలో ఆన్‌లైన్‌ను ప్రారంభించాలని జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్, మాజీ కౌన్సిలర్ నథాడ్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. సోమవారం ప్రజాపరిష్కార వేదికలో ఆయన సబ్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధార్, పర్సంటేజీ, వికలాంగుల వైద్య పరీక్షలకు సంబంధించి సచివాలయంలో ఆన్‌లైన్ ఓపెన్ చేయాలని ఆయన కోరారు. అనంతరం పట్టణంలో ట్రాఫీక్‌ను నియంత్రించాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయా సర్కిల్లో పోలీస్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేయాలని, మున్సిపల్, నెహ్రూమెమోరియల్ స్కూళ్లకు వెళ్లే 4వేల మంది విద్యార్థులు ట్రాఫీక్ వలన తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థులు వెళ్లే సమయంలో ట్రాఫీక్‌కు అంతరాయం కలుగకుండా చూసుకోవాలని సబ్ కలెక్టర్‌కు విన్నవించారు.



# ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత

**కెవిఆర్ జూనియర్ బాలికల కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుచరణ్**

**డోన్, మేజర్‌న్యూస్:** ఆధునిక ప్రపంచం లో యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగా హన పెంచుకోవడం వల్ల ఎయిడ్స్ వ్యాధి నిర్మూళ సాధ్యం అవుతుందని కెవిఆర్ జూనియర్ బాలికల కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుచరణ్ అన్నారు. డిసెంబర్ 1వ తేది ఎయిడ్స్ దినాన్ని పురస్కరించుకొ ని జిల్లా ఇంటర్ మీడియట్ ఆర్ఐఓ జి. లాలెప్ప ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రేష్మా నేతృత్వంలో సోమవారం ఏర్పాటు చేసిన ర్యాలీని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుచరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా ప్రజల్లో అవగాహన కల్పిం చడం వలన ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అయితే పూర్తిగా నిర్మూలించాలంటే యువతకు ఈ వ్యాధి గురించి సంపూర్ణ అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు ప్రజలకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించేదుకు ర్యాలీ చేశారు. ఎన్ఎస్ఎస్ అధికారిణీ రేష్మా మాట్లాడుతూ ఆఫ్రికా లాంటి దేశాలలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉండేదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ విశేష కృషితో ఇప్పుడిప్పుడే ఆ దేశాలు ఆర్థికంగా ముందడుగు వేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, హిమబింధు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుచరణ్, అధ్యాపకులు, వైద్యులు, విద్యార్థినీలు

# అర్జీదారులను పదే పదే తిప్పుకోవద్దు- కమీషనర్ పి.విశ్వనాథ్


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదా రులను పదే పదే తిప్పుకోవద్దని, ఫిర్యాదు ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి చట్టపరి ధిలో పరిష్కారం చూపాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్ యస్‌కి 23అర్జీలు కమీషనర్ స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చర్యలు తీసుకుంటామని కమీషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్న రాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఇంచార్జ్ సిపి బి.వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, ఎంఈ మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణగిరి సొసైటీ సిఈఓ సస్పెండ్

**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిఈఓ కె.శివన్న సస్పెన్షన్‌కు గురైయ్యారని ఆ సంఘం పి.ఐ.సి ఛైర్మెన్ కె.యి శేషాద్రి అన్నారు.కృష్ణగిరి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో బిజ నెస్ కరెస్పాండెంట్‌గా ఆగవెలి గ్రామంలో బుక్ కీపర్‌గా మరియు సొసైటీ సిఈఓగా విధులు నిర్వహిస్తూ..జీతభత్యం పొందారని సొసైటీ ఛైర్మెన్ తెలిపారు.బహుళ ఉద్యోగాలను నిర్వహిస్తున్న సర్వీస్ రూల్స్ నిబంధనల మేరకు సిఈఓను విధుల నుండి స్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

# హాస్టల్ విద్యార్థి అదృశ్యం పై వార్డెన్ ఫిర్యాదు



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కంబాలపాడు ఎస్సీ హాస్టల్ పదవ తరగతి విద్యార్థి జెండాఅంజి అదృశ్యం అయ్యాడని వార్డెన్ వెంకటేశ్వర్లు అన్నారు.డోన్ మండలం వెంకటనాయునిపల్లె గ్రామానికి చెందిన రామచంద్రుడు కుమారుడు జెండా అంజి ఆదివారం సాయంత్రం నుండి కనిపించడం లేదని తెలిపారు.కృష్ణగిరి పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశామని ఆయన పేర్కొన్నారు.వార్డెన్ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు.

# ఎంఈఓలను బదిలీ చేయాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని వివిధ మండలాల్లో అనేక సంవత్సరాలుగా మండల విద్యా శాఖ అధికారులు పనిచేస్తున్న ఎంఈఓలను బదిలీలు చేపట్టాలని పిడిఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ అన్నారు. సోమవారం నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందచేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందచేస్తున్న పిడిఎస్‌యు నాయకులు

ఈ సందర్భంగా రమణ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల్లో మండల శాఖ అధికారులు ఐదేళ్ల నుంచి 8ఏళ్ల వరకు కొనసాగడం కొసమెరుపు అని అన్నారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లను తనిఖీలు చేయడం లేదన్నారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యా శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదన్నారు. పాఠశాలలో వంటశాల శుభ్రంగా ఉంచడం లేదన్నారు. మధ్యాహ్న భోజన పథకం, పౌష్టికాహారం అందించి తనిఖీలు నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు హరికృష్ణ, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు పెన్షన్ భరోసా


వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పేద కుటుంబాల ప్రజలకు ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ భరోసా ఎంతో మేలు జరుగుతుందని 23వ వార్డు టీడీపీ ఇంచార్జి సోమల గూడూరు బాషా, టీడీపీ చేనేత నాయకులు బుగిడె నాగరాజులు పేర్కొన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అ వార్డులో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాడి ఇంట్లో పెద్ద కొడుకుగా నేనున్నానంటూ పింఛన్ ఐదు రెట్లు పెంచి భరోసా కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఇటువంటి ముఖ్యమంత్రి ఉండడం మన రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు - ఎస్పీ విక్రాంత్ పాటిల్


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వద్దని త్వరితగతిన విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కొత్తపేటలోని టుటౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 102ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, రామకృష్ణ, రమేష్, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

# పట్టణంలో డ్రైనేజీ పనులను పరిశీలించిన మంత్రి బి.సి


డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లె రూరల్ మేజర్ ,న్యూస్:** బనగానపల్లె పట్టణంలో జరుగుతున్న డ్రైనేజి పనులను సోమవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. డ్రైనేజి అభివృద్ధి పనుల్లో భాగంగా రహదారులపై గుంతలు తీసి ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్యకు దారి తీస్తుందన్నారు. ఎక్కువ కాలం గుంతలు అలానే ఉంటే ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలకు తావు లేకుండా ప్రత్యామ్నాయ రహదారులవైపు వాహనాల మళ్లింపు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అభివృద్ధి పనులను పూర్తి చేసి ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టాలని తెలిపారు.

# వివాద రహితుడు పబ్బతి వేణుపై ఆరోపణలు తగవు

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** నంద్యాల అభివృద్ధికి పాటుపడుతూ వివాదరహితుడిగా పేరున్న వ్యాపార వేత్త పబ్బతి వేణుపై ఆరోపణలు తగవు అని బీజేపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు అన్నారు. సోమవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల పట్టణ అభివృద్ధికి పాటుపడుతున్న వ్యాపారి వేణుపై వస్తున్న ఆరోపణలు తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో కొన్నేళ్లుగా నిర్మాణ రంగంలో మంచిపేరు సంపాదించుకొని ఇళ్లు, అపార్‌మెంట్లు నిర్మిస్తూ వివాద రహితుడిగా ఉంటూ సేవా గుణంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు. నంద్యాలలో కొన్ని రోజులుగా ఓ ఆటల సమస్యపై పత్రికల్లో, సోషల్ మీడియాలో పబ్బతి వేణుపై దురుద్దేశంతో, కుట్ర కోణంతో విమర్శలు చేయడం తగదని అన్నారు. ఆ స్థలం సమస్యపై బాధితులు నేరుగా వచ్చి ప్రచార మాధ్యమాల్లో కానీ, పోలీస్,రెవెన్యూ, పెద్దల వద్ద సమస్య పరిష్కరించుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో పట్టణ అభివృద్ధికి, నమ్ముకున్న కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకొని నిజాయితీగా వ్యాపారాలు చేస్తూ మచ్చలేని వ్యాపారిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. పబ్బతి వేణు రియల్ ఏస్టేట్ వ్యాపారం నుంచి కాంట్రాక్ట్ పనుల రంగంలోకి రావడంతో మున్సిపాలిటీ పనులు దక్కించుకొని కొన్ని పనులు చేయడంతో కొన్ని ప్రాంతాలు అభివృద్ధి వేగంగా జరిగిందని అన్నారు. పట్టణం అభివృద్ధి చెందాలంటే వ్యాపారులు, కాంట్రాక్టర్లు ముందుకు వచ్చే విధంగా సహకారం అందించాలే కానీ వారిపై అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు. పట్టణంలో వందలాది మంది కార్మికులకు చేయూత అందిస్తున్న ఆయనపై తప్పుడు పత్రాలతో మోసం చేశారని చేస్తున్న విమర్శలు తీవ్రంగా ఖండించారు. శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు, మాజీ కౌన్సిలర్ మేడా మురళీదర్, కశెట్టి కృష్ణ మూర్తి, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, బిజ్జం సుబ్బారెడ్డి, మురళీధర్ చౌదరి, విజికే మూర్తి, పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసా పింఛన్‌తో ఆర్థిక ఊరట

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**


మహిళకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ భరోసా పించన్ వృద్దులకు, వికలాంగులకు, నిరుపేదలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఊరట లభిస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 8వ వార్డు సచివాలయం కొండపేట నందు ఎన్‌టిఆర్ భరోసా పించన్‌లను సోమవారం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పించన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రతి పింఛన్ మీ భరోసా, ప్రతి రూపాయి మీ అండ అని లబ్దిదారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరవేయడం తమ భాద్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామన్నారు.

**దొరపల్లెలో పింఛన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోట్ల :-** మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పింఛన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, 8వ వార్డు ప్రజలు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

# పేదలకు వరం..ముఖ్యమంత్రి సహాయనిధి- ఎమ్మెల్యే బుడ్డా


బాధితులకు సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమతలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరంలాంటిదని శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరులో వివిధ అనారోగ్య సమస్యలకు చికిత్స చేయించుకున్న 48 మంది లబ్ది దారులకు రూ. 51,06,083 విలువలగల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేద ప్రజల సంక్షేమాభివృద్ధికి పెద్దపీఠ వేస్తు ఆపదలో ఉన్న వారికి అండగా నిలిస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కనీసం ఆసుపత్రిలో చూపించుకునేందుకు కూడా ఆర్థిక స్థోమత లేని పేద, మద్యతరగతి ప్రజలకు అండగా నిలిచి ఆర్థిక భరోసానిచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమాభివృద్ధిపై పరుగులు పెట్టిస్తు ఎన్టీఆర్ వైద్యసేవలో లేని జబ్బులకు వైద్యం చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చి కొంత కాలంలోనే నియోజకవర్గంలో కోట్లరూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ చెక్కులపై నియోజకవర్గంలో కొందరు వైసిపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమని, మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధితో పాటు సొంత నిధులతో రోగులకు అండగా నిలుస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహానిధిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనే అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి, సంక్షేమము చేయడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని ఎద్దులదొడ్డి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గతంలో రూ.200 ఉన్న పెన్షన్‌ని చంద్రబాబు నాయుడు రూ2వేలు చేశారు అని అన్నారు . జగన్ రెండు వేల పెన్షన్ను రూ 3 వేలు చేస్తానని మాట ఇచ్చి మడమతిప్పారు అని అన్నారు. రూ 250 ప్రకారం వంతుల వారీగా 4 సంవత్సరాల తర్వాత రూ 3 వేలు చేశారు అని అన్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాముల విజయ్, మరెళ్ళ సొసైటీ చైర్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసులు గౌడ్, గోవింద్ రెడ్డి, పొన్నె రంగప్ప రాజు, వీరేష్ గౌడ్,బొమ్మిరెడ్డి, రామనాథ్ రవి కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, టిడిపి నాయకులు తిమ్మయ్య చౌదరి, మనోహర్ చౌదరి కృష్ణమూర్తి చౌదరి, పగిడిరాయి ఈశ్వర్ రెడ్డి, జొన్నగిరి మిద్దె వెంకటేష్ యాదవ్, కొమ్ము వెంకటేశు, తిరుపాల్ నాయుడు ,బర్మా వీరేష్, గంగసాని మోహన్, బొందిమడుగుల మోహన్, ప్రతాప్ యాదవ్, రాంపల్లి శీను, వెంకటరాముడు గౌడు, పగిడిరాయి ఎర్ర మీసాల సుంకన్న, డీలర్ సుంకన్న, కొత్తూరు చక్రపాణి, ఎంపీడీవో విశ్వమోహన్, ఏవో సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి గీత, విఆర్ఓ తిమ్మయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ పులి శేఖర్, ఏఎన్ఎం దీప తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను ఆదరిద్దాం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** హెచ్ఐవి వ్యాధిగ్రస్తులను ఆదరించాలని, వారు కూడాఅందరితో సమానమేనని హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు అధైర్యపడవలసిన అవసరం లేదని మందులతో జీవితకాలం పెంపొందించుకోవడంతో పాటు, ఆరోగ్యంగా జీవించవచ్చుని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే - 2025 సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి వరకు ర్యాలీనిర్వహించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ సోమవా రం హేచ్.ఐ. వి భాదితులతో అల్పాహార విందులో పోల్గోన్నారు .హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితుల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష, అపోహలు లేకుండా ప్రతి ఒక్కరూ మానవీయతతో వ్యవహరించాల న్నారు.. హెచ్ఐవి ప్రారంభ దశలోనే గుర్తించట్లయితే వెంటనే ట్రీట్మెంట్ తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్, జిల్లా లెప్రసి ఎయిడ్స్ మరియు టీవీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి..ఎమ్మెల్యే అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం రుద్రవరంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లపంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెలా 1వ తేదీనే ఇంటివద్దకే పెన్షన్లు అందిస్తున్నామని, గత ప్రభుత్వ హయాంలో గందరగోళంగా మారిన వ్యవస్థను గాడిలో పెట్టామని పేర్కొన్నారు. రాష్ట్రం ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఒకటో తేదీ ఉదయాన్నే లబ్ధిదారుల చేతికి పెన్షన్ అందిస్తున్నామని, దీంతో రాష్ట్రమంతటా పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. రుద్రవరం మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, ఇందులో భాగంగా మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి దాదాపు రూ. 3 కోట్ల 19 లక్షల నిధులు మంజూరుచేయించామని ఎమ్మెల్యే తెలిపారు. శ్రీరంగాపురం గ్రామానికి 40 లక్షలు, ఎల్లవత్తుల గ్రామానికి 42 లక్షలు, చిన్న కంబలూరు, పెద్ద కంబలూరు, రుద్రవరం ఫేజ్-2 లో ఒక్కో గ్రామానికి రూ. 42 లక్షల చొప్పున, తిప్పారెడ్డిపల్లి, ముత్తులూరు ఒక్కో గ్రామానికి 36లక్షలచొప్పున, ఆర్. నాగులవరం గ్రామానికి 39 లక్షలు కేటాయించినట్లు ఆమె వివరించారు. ఉపాధి హామీ పథకం కింద రుద్రవరం మండలంలో రోడ్ల నిర్మాణానికి మొదటి విడతలో రూ. 2.68 కోట్లు, రెండవ విడతలో రూ.1.96 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే తెలుగు గంగ ప్రాజెక్టు కింద పంట కాలువలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, దాదాపు రూ. 100 కోట్లతో ఆ పనులు చేపట్టేందుకు మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. రేపు జరగబోయే సమావేశంలో నీటి విడుదల, పంటల సాగుపై స్పష్టత వస్తుందని, రైతుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రతిపక్షాలు కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నాయని ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎల్వి రంగయ్య, పోలా గురుమూర్తి, ఎర్రం ప్రతాపరెడ్డి, కొమ్మలపాటి రాజారావు, అల్లడి శేఖర్, బండారు బాలరాజు, జంగా వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్ యాదవ్, కోరే సంజీవ రాయుడు, ముత్తలూరు నాగేశ్వర రెడ్డి, పలువురు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా పనులకే దిక్కులేదు-కార్యకర్తలకు ఏమిచేస్తాం..

- తహశీల్దార్ ఉన్నా ఒకటే-లేకున్నా ఒకటే..
- యేపనులు చేయడంలేదంటూ తహశీల్దార్‌పై ఆగ్రహం
- తహశీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తాం
- తహశీల్దార్ కోసిగికి ఎందుకొస్తాడో తెలియదు..?
- రాఘవేంద్రరెడ్డికి టిడిపి నాయకులు ఫిర్యాదు



తహశీల్దార్‌పై ఆగ్రహం చేస్తున్న టిడిపి నాయకులు

**కోసిగి మేజర్ న్యూస్:** మా ప్రభుత్వం వచ్చింది.. ప్రజలకు, కార్యకర్తలకు న్యాయం చేస్తాం, పనులు చేస్తాం.. అని కోటి ఆశలతో పనులు చేపట్టే కోసిగి తహశీల్దార్‌వల్ల మా పనులు చేయడంలో తహశీల్దార్ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇలాంటి తహశీల్దార్ వల్ల మా పనులకేదిక్కు లేనప్పుడు కార్యకర్తలకు యేపనులు చేస్తామని తెలుగుదేశం నాయకులు టిడిపి నాయకులు, టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి ఫిర్యాదుచేశారు. సోమవారం కోసిగిలో ఫించన్ పంపిణీ కార్యక్రమానికి టిడిపి ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి మైనార్టీ కాలనీ ఫించన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి తహశీల్దార్ వేణుగోపాల్ హాజురుకావడంతోనే తెలుగుదేశం నాయకులు మండల అధ్యక్షుడు రామిరెడ్డి, సహకారసంఘం అధ్యక్షులు అయ్యన్న, మార్కెట్‌యార్డు చైర్మెన్ నర్సరెడ్డితోపాటు హొళగుంద కోసిగయ్య తహశీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. కోసిగి మండలంలో తహశీల్దార్ ఉన్నాడా..లేడా..? ఎప్పుడు వస్తున్నాడు.. ఎప్పుడు వెళుతున్నాడో..! తెలియని పరిస్థితి ఉందన్నారు. తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు, రైతులకు, కూటమి కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి పనులు చేయలేదని రాఘవేంద్ర దృష్టికి తీసుకెళ్ళారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఉన్నా.. తహశీల్దార్ కూటమి నాయకుల పని చేయడంలేదని ఇలా ఉంటే కార్యకర్తలకుగాని, ప్రజలకుగాని ఏమి న్యాయం చేస్తామని, ఏమి పనులు చేస్తామని పార్టీమనుగడ కష్టమని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. తహశీల్దార్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మధ్యాహ్నం 1గంటకు, 2గంటలకు రావడం జరుగుతుందన్నారు. అలాగే రైతుల పాస్‌పుస్తకాలు, భూవివాద సమస్యలు, విద్యార్థుల క్యాస్ట్, ఇన్‌కమ్ వంటి వాటిని కూడా తహశీల్దార్ పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయానికి వెళితే ఆయన ఎప్పుడు వస్తారో.. ఎప్పు వెళుతారో.. తెలియని పరిస్థితి ఉందని తహశీల్దార్ దృష్టికి తీసుకెళితే మాయమాటలు చెప్పి కాలక్షేపం చేస్తూ తప్పనిసరిగా చేస్తాను అని.. సర్ధిచెప్పి పంపిస్తున్నారని వెళ్ళిన తరువాత తోటి ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఇలాంటి సమస్యలు తన దృష్టికి తీసుకురాకూడదని ఆసమస్యలను పక్కన పెట్టెండని ఎవరు ఏమిచేస్తారు..? నన్నేమి చేయలేరు.. ఆ పనిని తరువాత చూస్తాం.. పక్కన పెట్టండి అంటూ.. తోటి ఉద్యోగస్తులపై హుకుం జారీచేస్తున్నాడని నాయకులు ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డితో మొరపెట్టుకున్నారు. ఇప్పటికైనా ఇన్‌చార్జి స్పందించపోతే కలెక్టర్ దృష్టికి తీసుకెళాతామని.. ఇలాంటి తహశీల్దార్ మన మండలానికి వద్దని రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈఅధికారి వద్దని గట్టిగా చెప్పినట్లు సమాచారం.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు నారపు రెడ్డి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేస్తుందని క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపు రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్‌దారులకు పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా నారపు రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ జరుగుతుందని తెలిపారు. దీంతో పింఛన్‌దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అరటి రైతులకు అండగా మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన

**క్షేత్రస్థాయిలో స్వయంగా సమస్యలు తెలుసుకునేందుకు పల్లెబాటకు శ్రీకారం**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
అరటి రైతులకు అండగా నిలిచేందుకు, క్షేత్రస్థాయిలో స్వయంగా సమస్యలను తెలుసుకునేందుకు మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పల్లెబాటకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే నంద్యాల జిల్లాలో అధికరంగా అరటి పంటల సాగుచేసే ప్యాపిలి మండలంలోని అరటి రైతలకు కూటమి ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2వ తేదిన మాజీ ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనా థ్‌రెడ్డి నష్టపోయిన అరటిరైతుల పంటలను పరిశీలించేందుకు పర్యటించనున్నారు. మండలంలోని హుస్సేనాపురం, డి.రంగాపురం గ్రామాలలోని అరటి తోటలను క్షేత్రస్థాయిలో మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పర్యటించనున్నారు. అనంతరం అరటిపంటను సాగు చేసిన రైతులను కలిసి వారి భాధలను ప్రభుత్వానికి తెలిసే విధంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వైకాపా నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ కార్యక్రమానికి రైతులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెలిసే విధంగా చేద్దామన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల**



సౌకర్యాలపై వివరాలను వైద్యులనడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సల కోసం వచ్చే రోగుల పట్ల మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డోన్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే కోట్ల ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల ఆసుపత్రిలోని ప్రతి విభాగాన్ని స్వయంగా పరిశీలించి, రోగులకు అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర చికిత్స విభాగం, ప్రసవ గది, ల్యాబ్ సేవలు, ఫార్మసీ, ఇన్ పేషెంట్ వార్డులు వంటి విభాగాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను సమీక్షించారు. అనంతరం రోగులు వారి బంధువులతో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవలపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల్లో ఎక్కడైనా లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజలకు ప్రత్యేకమైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు.

# 14న హైందవ శంఖారావం



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** నగరంలోని బాలాజీ నగర్‌లో హైందవ శంఖారావం కార్యక్రమాన్ని ఈ నెల 14వ తేదీన నిర్వహిస్తున్నట్లు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు తెలిపారు. సోమవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 1925లో విజయదశమి రోజున నాగపూర్‌లో డా.కేశవరావు బలిరాం హేడ్గే పారంభించారన్నారు. 2025 విజయదశమికి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది దేశం మొత్తం మీద రాష్రీటయ స్వయం సేవక్ ఏడు కార్యక్రమాలు చేయాలని నిర్ణయించిందన్నారు. వాటిలో మూడవ కార్యక్రమం హిందూ సమ్మేళనం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. అందులో భాగంగా నగరంలోని బాలాజీనగర్‌లో హైందవ శంఖారావం ఈ నెల 14వ తేదీన క్లౌడ్ 9అపార్ట్‌మెంట్ పక్కనున్న స్థలంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాధా మనోహర్ దాస్ స్వామీజీ వస్తున్నారన్నారు. కావున బస్తీలోని ప్రజలు కులాలకు అతీతంగా హిందువులు అందరు కుటుంబ సమేతంగా వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి ..ఎమ్మెల్యే గిత్త జయ సూర్య



**పాములపాడు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం మండలం పరిధిలోని ఇస్కాల గ్రామంలో ఎన్టీఆర్ -భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఇప్పటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందడం లేదని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య స్పందిస్తూ, అర్హులైన లబ్ధిదారులు తమ వివరాలతో పాటు దరఖాస్తులను తక్షణమే ఆన్‌లైన్‌లో అప్లై చేసుకునేలా ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, కూటమి నాయకులు, హరినాథ్ రెడ్డి, వేంపెంట సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, మోహన్ గౌడ్, రాములమ్మ,కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనానికి రూ.80 వేలు విరాళం



విరాళం ఇస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు గోవిందగౌడ్

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనానికి టీడీపీ మండల సీనియర్ నాయకుడు దాత ఈడిగ గోవిందగౌడ్,తనయులు సోమవారం రూ.80 వేలు విరాళం ఇచ్చారు.సేవాధృక్పదంతో వారు కనకదాసు విగ్రహ ప్రతిష్టాపనానికి తమవంతు సహాయం అందించడంతో ఈ సందర్బంగా గోవిందగౌడ్‌కు కురువ సంఘం నాయకులు శాల్యును కప్పి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎల్లార్తి దర్గప్ప,పెద్దహ్యాట మల్లయ్య,గాదిలింగప్ప, మల్లికార్జున,టీడీపీ మాజీ మండల కన్వీనర్ వీరనగౌడ,మోయిన్ పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పీ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** ఓర్వకల్లు పోలీస్ స్టేషన్‌ను కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఎస్ఐని ఆదేశించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరాతీశారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కర్నూలు రూరల్ సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ సునీల్ కుమార్, ట్రైనింగ్ ఎస్ఐ అఖిల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

APPSC,TGPSC
UPSC CIVIL SERVICES
EXAMS SPECIAL

# భారత ప్రజాస్వామ్యం – ఎన్నికలు

**భారత ప్రజాస్వామ్యం - ఎన్నికలు**

(Indian Democracy - Elections)

**ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వెన్నుముక, ప్రభుత్వ నావకు చుక్కాని. పాలనా సౌధానికి పునాది, మరియు శాంతి యుతంగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే వజ్రాయుధం లాంటివి. ప్రపంచ వ్యాప్తంగా 122 దేశాల్లో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు కొనసాగుతుండటాన్ని బట్టి ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని అర్థంచేసుకోవచ్చు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత స్వాతంత్ర్యం పొందిన అనేక దేశాలలో నేటికి నియంతృత్వ పాలన కొనసాగుతున్న తరుణంలో మనదేశంలో మాత్రం నిజమైన సర్వసమగ్ర ప్రజాస్వామ్యం నిరాటంకంగా కొనసాగుతూనే ఉండటం హర్షించ దగ్గ విషయం.**

మనది బ్రిటన్ తరహా ప్రజాస్వామ్యం అయినప్పటికీ రాజ్యాంగ రూపకల్పన దశలోనే సర్వ సమగ్ర ప్రజా స్వామ్య ఏర్పాటుకు గాను అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా చట్టం ముందు అందరూ సమానులే, అందరికీ సమాన అవకాశాల కల్పన, సమన్యాయ పంపిణీ, సామాజిక భద్రత, సార్వత్రిక విద్య, ఆరోగ్యం మరియు ఇతర అవకాశాల కల్పన వంటి విషయాలలో భారత దేశం నిజమైన ప్రజాస్వామ్యంగా వెలుగొందుతుండటం హర్షించదగ్గ విషయం.

ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు రాజకీయ పార్టీలు, మనదేశంలోని బహుళపార్టీ వ్యవస్థ ఒక రకంగా ప్రజాస్వామ్యం యొక్క పరిధిని మరింత పెంచడానికి దోహదపడుతున్న అంశంగా పేర్కొనవచ్చు. అయితే ప్రజా రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవడం వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పూర్తి స్థాయిలో విజయవంతం కాలేకపోతుందన్న విమర్శ ఉంది.

**భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రత్యేక లక్షణాలు:**

1. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ
2. స్వేచ్ఛాయుత ఎన్నికలు
3. కాలానుగుణ ఎన్నికల ఆధారంగా ప్రభుత్వాల మార్పు / ఏర్పాటు
4. రాజ్యాంగ బద్ధ స్వయం ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్
5. బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ
6. స్వేచ్ఛాయుత న్యాయ వ్యవస్థ
7. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో ప్రభుత్వాలు
8. స్వేచ్ఛాయుత మీడియా
9. ప్రభుత్వ నియంత్రణలో మిలటరీ
10. శాంతియుత పద్ధతిలో అధికార మార్పిడి

వంటి విశిష్ట లక్షణాలను కలిగి ఉండి ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

మన పొరుగున వున్న పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంక వంటి దేశాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు అస్థిరత్వాన్ని ఎదుర్కొంటుండగా మన దేశంలో మాత్రం ప్రజాస్వామ్యం సుస్థిరంగా కొనసాగుతూనే ఉన్నది. అంతేకాకుండా పశ్చిమదేశాల కంటే ఉన్నతంగా మన దేశంలో పేద, సామాన్య నిరక్షరాస్య ప్రజలు ఎన్నికల పట్ల ఆసక్తిని చూపడం మన ప్రజాస్వామ్యం గొప్పతనంగా భావించవచ్చు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా వెలుగొందుతున్న భారత ప్రజాస్వామ్యం ఏడు దశాబ్దాల కాలంలో అనేక రంగాలలో విజయవంతమయినప్పటికీ కొన్ని అంశాలలో మాత్రం విఫలమయ్యిందన్న విమర్శలు ఉన్నాయ్. ముఖ్యంగా ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రధాన ఆధారమైన ఎన్నికల వ్యవస్థ లోని లోపాలు మొత్తం ప్రజాస్వామ్యాన్నే బలహీనపరుస్తున్నాయి. ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, ధనప్రాబల్యం, హింసాకాండ, అందులోను రాజకీయ పార్టీలు నేరస్తులకు కూడా ఎన్నికలలో పోటీచేసే అవకాశం కల్పించడం వల్ల నేంమయ రాజకీయాలు నేడు ప్రజాస్వామ్యాన్ని బలహీన




పరుస్తున్నామన్న వాదన కలదు. రాజకీయ పార్టీలకు సైద్ధాంతిక నిబద్ధత లేకపోవడం, రాజ్యాంగ లక్ష్యాలకు కట్టుబడి ఉండకపోవడం, వ్యక్తి ఆరాధన, కుటుంబ ఆరాధన వంటి అంశాల వల్ల అంతర్గత ప్రజాస్వామ్యం లేక దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను సరైన దిశలో నడిపించలేక పోతున్నాయి.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన దేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

రాజ్యాంగంలోని XV వ విభాగంలోని నిబంధన 324 నుండి 329 (బి) వరకు గల ప్రకరణలు ఎన్నికల నిర్వహణకు సంబంధించినవి.

అదేవిధంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం - 1950, ప్రజాప్రాతినిద్య (ఎన్నికల నిర్వహణ మరియు ఎన్నికల ఫిర్యాదు) నియమాల చట్టం - 1951, ఎన్నికల (సవరణ) చట్టం 2003 వంటి అనేక చట్టాలతో పాటు ఎన్నికల వ్యవస్థ సమర్ధవంతంగా ఎన్నికలను నిర్వహించడానికి గాను వివిధ కమిటీలను (సంయుక్త పార్లమెంటరీ కమిటీ, తార్కుండే కమిటీ, దినేష్ గోస్వామి కమిటి) కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

రాజ్యాంగంలోని నిబంధన 324 ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, లోక్సభ, రాజ్యసభ, రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్లకు సంబంధించిన ఎన్నికలను నిర్వహించుటం, పర్యవేక్షించటం, ఎన్నికలకు సంబంధించిన ఆదేశాలను జారీచేసే అధికారాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఇవ్వటం జరిగింది. ఎన్నికల కమీషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల తేదీలను, ఎన్నికల నియమావళిని, ప్రకటించడం, ఓటర్ల జాబితాను తయారు చేయడం, రాజకీయ పార్టీలకు గుర్తింపునివ్వటంతోపాటు ఎన్నికల ఫలితాలను ప్రకటించడం వరకు అన్ని దశలలో పూర్తిస్థాయి అధికారాలను కలిగి ఉండును. ఎన్నికల సంఘానికి నిర్దిష్టమైన అధికార యంత్రాంగం లేనందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఉపయోగించుకుంటుంది. రాజుల కాలంలో ప్రజలకు కావాల్సింది రాజులే నిర్ణయించేవారు కాని ఆధునిక కాలంలో ప్రజలే పాలకులుగా ఉన్నారు. భారత దేశం లాంటి ప్రాతినిధ్య ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికలు ప్రజల్లో రాజకీయ, సాంఘీక చైతన్యాన్ని పెంచి ప్రజాభిప్రాయాన్ని న్యాయచట్టంలో ఇమడ్చడమే కాకుండా పాలకులు ఎవరన్నది అంతిమంగా నిర్ణయిస్తాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ విజయవంతమవ్వాలంటే ప్రజాస్వామ్య ప్రక్రియకు ప్రాణాధారమైన ఎన్నికల వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉండాలి. అయితే మన ఎన్నికల వ్యవస్థలోని కొన్ని లోపాలున్నాయి.

**లోపాలు**

1. ఎన్నికలలో సాధారణ మెజారిటీ పద్ధతిని అనుసరించడం, బ్రిటీష్ వారి నుండి పొందిన ఈ విధానంలో పోలైన ఓట్లలో అత్యధిక ఓట్లను పొందిన వ్యక్తిని గెలిచినట్లుగా పరిగణించడం జరుగుతుంది.

ఉదాహరణకి మొత్తం ఓట్లలో పోలైన ఓట్లు 60 శాతం ఉంటే నలుగురు అభ్యర్థులు ఓట్లను పంచుకొన్నట్లయితే (20% 15% 16% 9%) 20 శాతం ఓట్లు పొందిన అభ్యర్థి గెలుపొందటం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విఘాతం కలిగించే అంశం. ఇందులో 20 శాతం మంది అనుకూలంగా, 80శాతం మంది వ్యతిరేకంగా ఉన్నా అభ్యర్థి గెలుపొందటం చర్చనీయ అంశంగా మారుతున్నది. అంతేకాకుండా రాజకీయ పార్టీలు కూడా తక్కువ శాతం ఓట్లతో ఎక్కువ శాతం సీట్లను పొందటం ప్రతి ఎన్నికల్లోను కనపడుతున్నది.

ఉదాహరణకి 1999 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ 28.35 శాతం ఓట్లతో 114 సీట్లను పొందగా బి.జె.పి మాత్రం 23.75 శాతం ఓట్లతో 182 సీట్లను పొందటం ఆశ్చర్యాన్ని కలిగించే అంశం.

2.ఎన్నికల్లో ధన ప్రభావం ఎక్కువగా ఉండటం, ప్రతి రాజకీయ పార్టీ గెలుపే పరమావాదిగా గెలిచే శక్తి వున్న వారికి టికెవారికి టికెట్లను ఇవ్వటం జరుగుతున్నది అదే విధంగా రాజకీయ పార్టీలు ఎన్నికల్లో ఖర్చు పెట్టడానికి అవసరమైన నగదు వనరుల కోసం ప్రైవేట్ సంస్థలు, కంపెనీల నుండి డొనేషన్ ను పొందటం, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా సంస్థలు, కంపెనీలకు సహాయపడటం సర్వసాధారణ అంశంగా మారుతున్నది.

3.ఎన్నికల సంఘానికి ఎన్నికల నిర్వహణకు గాను ప్రత్యేకమైన యంత్రాంగం లేకపోవడం వల్ల తప్పనిసరిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికా యంత్రాంగాన్ని వినియోగించుకోవాల్సి రావడం వల్ల సాధారణంగానే అధికార దుర్వినియోగం జరిగే అవకాశం లేకపోలేదు.

4.ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోవడం, రిగ్గింగ్ బూత్ల అక్రమణ, ఎన్నికల సిబ్బందిపై దౌర్జన్యాలు వంటివి ఏదో ఒక చోట జరుగుతూనే ఉంటున్నాయి.

5. ఓటర్ల బలహీనతను ఆసరాగా చేసుకొని వారిని ఆకర్షించేందుకు జనాకర్షక పథకాలను ప్రవేశపెట్టడం, అదేవిధంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువుల సరఫరా వంటి చర్యలకు పాల్పడటం.

6.స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ఎన్నికల నిర్వహణ కష్టతరంగా ఉండటం మరో సమస్య.

**Dr. P. Harish,**
**Director**
**Perfect Academy,**
**Hyderabad.**



## ఇంటలిజెన్స్ బ్యూరో ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీ

కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన ఇంటలిజెన్స్ బ్యూరో అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ (ACIO) గ్రేడ్ 2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 258 అసిస్టెంట్ సెంట్రల్ ఇంటలిజెన్స్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషనల్ టెక్నాలజీ పోస్టులు 90, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ పోస్టులు 168 వరకు ఉన్నాయి. అన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. అర్హత కలిగిన అభ్యర్థులు నవంబర్ 11 , 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్, పీజీ ఉత్తీర్ణతతో పాటు 2023, 2024, 2025 గేట్ పరీక్షలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో అర్హత సాధించి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి సెప్టెంబర్ 28, 2025 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఈ అర్హతలున్న వారు ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 16, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

గేట్ స్కోర్, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ, గేట్ స్కోర్‌ల ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఖాళీల సంఖ్యకు 10 రెట్లు చొప్పున దరఖాస్తులు వస్తే నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, నైపుణ్య పరీక్ష ఢిల్లీలో జరుగుతుంది. ఎంపికైన వారికి నెలకు రూ.44,900 నుంచి రూ.1,42,400 వరకు జీతంగా చెల్లిస్తారు. దరఖాస్తు ఫీజు కింద యూఆర్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.200, మహిళలు ఇతర కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు రూ.100 చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి.

**ఎంపిక విధానం..**

మొత్తం పరీక్ష 1175 మార్కులకు ఉంటుంది. ఇందులో గేట్ స్కోర్‌కు 750 మార్కులు కేటాయిస్తారు, స్కిల్ టెస్ట్‌కు 250 మార్కులు, ఇంటర్వ్యూకు 175 మార్కులు ఉంటాయి. ఇతర వివరాలకు https://www.mha.gov.in/en చూడండి.

# ఎయిడ్స్ రోగులను చిన్నచూపు చూడరాదు

**-అళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డానుజాత**

**-ఎయిడ్స్ ర్యాలీలో పాల్గొన్న డానుజాత**

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఎయిడ్స్ రోగులను చిన్నచూపు చూడరాదని ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ డానుజాత సూచించారు. ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమువారం చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ వారు అళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారులు సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజల్లో ఎయిడ్స్ పై చైతన్యం కలిగించారు ఈసందర్బంగా డా.నుజాత మాట్లాడుతూ 1970లో మొదట ఆఫ్రికాలో ఎయిడ్స్ వ్యాధిని గుర్తించారన్నారు. అనంతరం ఈ వ్యాధి ప్రపంచానికంతా వ్యాపించిందన్నారు. ఎయిడ్స్ హెచ్ఐవి వైరస్ నుంచి వ్యాపిస్తుందన్నారు. ఒకరి రక్తం మరొకరికి చేరడం ద్వారా, సురక్షితం కాని శృంగారం వల్ల ఈవ్యాధి వ్యాపిస్తుందన్నారు ఈవ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి నివారణకు ముందుకు రావాలని పిలువునిచ్చారు. ఎయిడ్స్‌పైఎవరు ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని వ్యాధిసోకకుండ సురక్షితమైన మార్గాలను అనుసరించాలని డా.సుజాత సూచించారు ఇందులో భాగంగా ఆళ్లగడ్డలోని పొట్టిశ్రీరాముల సర్కిల్లో మానవహారం, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీ కోఆర్డినేటర్ వర్ధనాచారి, నోడల్ ఆఫీసర్ మధుశేఖర్, మల్లేశ్వరరెడ్డి, ప్రభుత్వ అనుపత్రి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఆశవర్కర్లు మెప్మాసిబ్బంది, వైసిపిఎం స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల రెడ్ రిబ్బన్ విభాగం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌ః** మండల కేంద్రమైన దొర్నిపాడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భీమునిపాడు గ్రామంలో ఆయుస్మాన్ ఆరోగ్యమందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట భార్గవ్ ఆధ్వర్యంలో జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్బంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ సమయంలో హెచ్.ఐ.వి సంక్రమణ మార్గాలు, నివారణ చర్యలు ముందస్తు పరీక్షల ప్రాధాన్యం గురించి వివరించారు. ఎయిడ్స్ బాధితులకు అండగా ఉండాలని వివక్షకు తావు లేదని సి.హెచ్.ఒ వెంకట భార్గవ్ తెలిపారు. పి.హెచ్.సిలో ఎయిడ్స్ పరీక్షలు సులభంగా అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట భార్గవ్, ఎంపిహెచ్ నారాయణమ్మ, ఆశా కార్యకర్తలు నాగలక్ష్మి, ప్రభావతి, వెంకటసుబ్బయ్య, మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివ కుమార్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎయిడ్స్ సిబ్బంది

# మెప్మా ఆర్‌పిల వేతనాలు ఇవ్వాలి

**ః– జిల్లా కార్యదర్శి ఉమాదేవి**

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** మహిళా మాట్ గ్రూపు సభ్యులు చెల్లించిన రూ.65లక్షలు విడుదల చేయాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏపి మెప్మా జిల్లా కార్యదర్శి ఉమాదేవి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్పీలు ధర్నా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆర్‌పిల నెల వేతనం రూ.26వేలు అమలు చేయాలని, వేతనాలను వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని కోరారు. శ్రీ అభయ హస్తం పేరుతో వసూలు చేసిన పొదుపు మొత్తాలు, వడ్డీలను గ్రూపులకు చెల్లించాలన్నారు. మహిళలకు నెలకు రూ.2వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.


ధర్నా చేస్తున్న మహిళలు

# పేదల జీవితంలో వెలుగులు నింపుతున్న పథకం ఎన్టీఆర్ భరోసా

**– కురువ కార్పొరేషన్ ఛైర్మెన్ మాన్వి దేవేంద్రప్ప**

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రతి లబ్దిదారుడి ఇంటికెళ్ళి పెన్షన్లు కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పథకం పేదల సంక్షేమం కోసం తీసుకున్న అత్యంత ప్రజావసరుల నిర్ణయమని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు వంటి సామాజికంగా వెనుకబడిన వర్గాల జీవనానికి ఈ పెన్షన్లు నిజమైన స్థిరమైన భరోసా ఇస్తున్నాయని తెలిపారు. లబ్దిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయం వారి రోజు వారే అవసరాలను తీర్చడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పేదల ఇళ్లదాక సంక్షేమం చేరడం లక్ష్యం, అందు కు ప్రజాప్రతినిధులంతా సమన్వయం చేసుకొని పని చేయాలని ఆయన వ్యాఖ్యానించారు. నాయకులు, గ్రామ వార్డు, సచివాలయ ఉద్యోగులు, లబ్దిదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.


పెన్షన్లు అందజేస్తున్న రాష్ట్ర కురువ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్

# పేదలకు వరం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

**-టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి**

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోస పింఛన్లు వరము లాంటివని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి అన్నారు. సోమవారం గిరిగేట్ల గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలోఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలో భాగంగా నేడు రూ.4వేలు, 6 వేలు,రూ 10 వేలు,రూ 15 వేలు పింఛన్లు అర్హులైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పింఛన్లు పేదలకు వరము లాంటివని తెలిపారు. ఎమ్మెల్యే కె ఈ శ్యామ్ కుమార్ నియోజవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుబాబు చౌదరి, టిడిపి నాయకులు బలరాముడు, బోలా మల్లికార్జున ,సత్యప్రకాష్ ,బోల రంగస్వామి, బోలా రవి, పంచాయతీ కార్యదర్శి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పగిడిరాయి గ్రామంలో టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఎర్ర మీసాల సుంకన్న, డీలర్ సుంకన్న ,రాంపురం గ్రామంలో టిడిపి నాయకుడు మల్లయ్య ,బొందిమడుగుల గ్రామంలో సర్పంచ్ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ తదితరులు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.




# కట్కా పోటీలో విద్యార్థినీలకు రజితం

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు అఖిల రుబిక రాష్ట్ర స్థాయి ఘటక ఆటల పోటీలో రజితం సాధించినట్లు హెచ్ఎం విఠోబ రావు, పిడిలు రవీంద్ర, నరసింహా రాజులు పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ, ఎమ్మిగనూరు మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల నందు నవంబరు 29, 30వ తేదిలలోజరిగినరాష్ట్రస్థాయిఅండర్–19 ఘట్కా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో రెండో స్థానం సాధించి రజితం సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థినీలను ప్రధానోపాధ్యాయులు, పిడిలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.


రజితం సాధించిన విద్యార్థినీలు

# హత్య కేసులో నిందితులు అరెస్ట్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సునీల్ షెరాన్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. గత నెల 19న చింతల ఆదిత్యప్రసాద్ తన తండ్రి మేదరి పుల్లయ్య కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు. గత నెల 29న మేదరి పుల్లయ్య మృతదేహం తెళ్ళపురి నుంచి బనగానపల్లెకు వెళ్ళే కుందూనదిలో బయట పడింది. తలపై గాయం ఉన్నట్లు గుర్తించాము. మృతుని కుమారుడు తన తండ్రిని గుర్తించారు. కేసును హత్య కేసుగా మార్చి విచారణను వేగవంతం చేశాం. పుల్లయ్యకు ధనుంజయ అనే వ్యక్తితో ఏడాదిన్నర క్రితం పరిచయం ఏర్పడింది. మృతుడు తన భార్యతో విడాకులు తీసుకొని ఒంటరిగా నంద్యాలలోఉంటున్నాడు.మృతుని ఆస్తులగురించి, ఒంటరి తనాన్ని గమనించిన ధనుంజయ పుల్లయ్యను చంపితే ఆస్తులు స్వాధీనం చేసుకోవచ్చునని కుట్ర పన్నారు. ఆ విషయాన్ని గడివేముల మండలం పెసరవాయి గ్రామానికి చెందిన గంగాధర రాఘవ, బిలకలగూడూరుకు చెందిన బెస్త శ్రీకాంత్, పెసరవాయికి చెందిన కాటేపోగు సంతోష్‌కు విషయం చెప్పాడు. వారికి డబ్బు ఆశ చూపించి ఈ నెల 13న ఒక వాహనాన్ని అద్దెకు తీసుకొని 14వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో మృతుడిని ఆటో నగర్‌కు తీసుకొని వెళ్ళారు. బోగేశ్వరంకు వెళ్ళే దారిలో వాహనం ఆపి పుల్లయ్యను రూ. 25 లక్షలు డిమాండ్ చేశాడు. పుల్లయ్య తన వద్ద లేవని చెప్పడంతో అతనిని హత్య చేశారు. మృతదేహాన్ని మద్దూరు గ్రామం వద్ద కుందూలో వేశారు. సోమవారం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి ల్యాప్‌టాప్, డివిఆర్, దస్తావేజులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా మెలగాలని, వ్యక్తిగత విషయాలు చెప్పవద్దని కోరారు. ఎవరి మీదనైనా అనుమానం ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్

# కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ అన్నారు. సోమవారం గాజులదిన్నె గ్రామంలో రూ. కోటి తో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజి పనులను ఆయన పరిశీలించారు. పనులు నాణ్యతతో చేయాలని కోరారు. టీడీపీ ప్రభుత్వంలోనే పేదలకు, గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఆయన గ్రామంలో పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పేదల బతుకుల్లో వెలుగు నింపిన పథకం ఎన్టీఆర్ బరోసా పథకం అన్నారు. చంద్రబాబు నాయుడి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజులదిన్నె మాజీ సర్పంచ్ యాకోబ్, ఉపసర్పంచ్ రాజు, రాముడు, టీడీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.


పింఛన్లను పంపిణీ చేస్తున్న రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

# జాగ్రత్త..మద్యం మత్తులో వాహనం నడిపితే తాటతీస్తాం

**మద్యం సేవించి వాహనంతో రోడ్డెక్కితే తప్పవు జరిమానాలు**

**వెల్దుర్తి ఎస్సై ఎం.నరేష్**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌ః** వాహనదారులు ఎవ్వరైనా సరే మద్యం మత్తులో వాహనం నడిపితే తాటతీస్తామని, మద్యం సేవించి వాహనంతో వాహనదారులు రోడ్డెక్కితే జరిమానాలు విధించడంలో ఉపేక్షించేది లేదని వెల్దుర్తి ఎస్సై ఎం.నరేష్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపినందుకు గాను సోమవారం 8 కేసులను నమోదు చేసి, ఒక్కొక్క ముద్దాయికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.80వేలను డోన్ కోర్టు జెఎఫ్‌సిఎం జడ్జి అపర్ణ జరిమానాలు విధించారని ఎస్సై ఎం.నరేష్ పేర్కొన్నారు. కావున మద్యం మత్తులో వాహనాలను నడపడం వలన ఇతరులకు తీవ్ర ఇబ్బందికంగా మారుతుందని, మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని, కావున వాహనదారులు జాగ్రత్తలు వహించాలన్నారు.

# ఉమామహేశ్వరుల పల్లకి సేవ

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌ః**

యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా స్వామి వారి పల్లకి సేవ నిర్వహించడం జరిగింది. ఉత్సవ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పాండు రంగారెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య



# శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి –మంత్రి బి.సి

- నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి బి.సి
- అమ్మవారి కళ్యాణ మండపం నిర్మాణానికి శ్రీకారం
- ఛైర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పి.వి నాగార్జున రెడ్డి



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. సోమవారంనాడు మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి నందవరం గ్రామానికి చేరుకోగానే ఆలయ మాజీ ఛైర్మెన్ పి.వి కుమార్ రెడ్డి, నూతన ఛైర్మెన్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దర్శనం అనంతరం ప్రమాణ శ్రీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం నుండి ఛైర్మెన్‌గా ఎన్నికైన పి.వి కుమార్ తన యుడు పి.వి నాగార్జున రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నందవరం ఆలయ అభివృద్ధికి పి.వి కుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని నేడు వారి తనయుడు పి.వి నాగార్జునరెడ్డి ఛైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని పి.వి కుటుంబం నుంచి 3వ తరం అమ్మవారికి సేవ చేసే భాగ్యం కలిగిందన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పి.వి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయాన్ని ఎంతోఅభివృద్ధిచేయడం జరిగిందని నందవరం గ్రామాన్ని కూడా పి.వి కుమార్ రెడ్డి అభివృద్ధి చేశారని తెలిపారు. ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం అభివృద్ధిని మరిచి కక్ష సాధింపు రాజకీయాలను చేయడం జరిగిందని అయితే అమ్మవారి ఆశిస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అన్నారు. నేడు వెల్లి పి.వి కుటుంబాన్ని తన కొడుకు నాగార్జున రెడ్డి అమ్మవారికి సేవ చేసే అవకాశం దక్కిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తాను మంత్రిగా ఎన్నికయ్యాక రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. యువ నాయకుడు మంత్రి లోకేష్ చేస్తున్న కృషి మరువలేనిదని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి విశేషమైన కృషి చేయడం జరుగుతుందని అన్నారు. గూగూల్‌లాంటి ఇంటర్నేషనల్ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అందుకు కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని తెలిపారు. నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయాన్ని అన్ని మౌళిక వసతులతో తీర్చిదిద్దడంతో కళ్యాణ మండపాన్ని కూడా నిర్మిస్తామని ఆయన తెలిపారు. నూతన ఛైర్మెన్ పివి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ తనమీద నమ్మకంతో తమకు ఛైర్మెన్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. నమ్మకాన్ని వొమ్ము చేయకుండా అమ్మవారి ఆలయ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పదవులు, వారసత్వం కాదని గతంలో తమ తాత తండ్రి అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారని వారికి ఏ మాత్రం చెడ్డపేరు తీసుకురాకుండా అమ్మవారి సేవలో ఉంటానని వారు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రిబి.సి



నూతన ఛైర్మెన్‌తో మంత్రి బి.సి దంపతులు

# మంత్రి టీజీ భరత్‌పై విమర్శలు మానుకోవాలి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా మార్చేందుకు పరిశ్రమలు తీసుకొచ్చేందుకు మంత్రి టీజీ భరత్ కృషి చేస్తుంటే దీనిని జీర్ణించుకోలేని వైసిపి నాయకులు ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని కేవలం మూడు రాజధానుల ప్రచారం మాత్రమే చేసిందన్నారు. కర్నూలుకు హైకోర్టు ఇస్తున్నామని ప్రగల్భాలు పలికారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబునాయుడు కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఇవ్వనున్నట్లు ప్రకటించారన్నారు. అందులో భాగంగానే మంత్రి భరత్ హైకోర్టు బెంచ్‌కు అనువైన శిథిలావస్థలో ఉన్న ఏ, బి, సి క్వార్టర్స్‌ను పరిగణలోకి తీసుకోవాలని కోరారని తెలిపారు. దీనిపై వైసిపి నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతూ భరత్ స్థలాలను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారనడం అవాస్తవమన్నారు. కొంతమంది వైసిపి నాయకులు ఏబిసి క్వార్టర్స్‌ను ఆక్రమించుకుని అధిక మొత్తంలో బాడుగలకు ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. వాటిని ఖాళీ చేసేందుకు ప్రస్తుతం నానా సాకులు చూపుతున్నారన్నారు. ఈ క్వార్టర్స్‌లో ఉన్న వారు గత ఏడాది తమ అంగీకారం తెలిపినా వైసిపి నాయకులు వారిని ఉసిగొలిపి కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కుట్రలు మానుకుని ప్రస్తుతం మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు నడుస్తోందన్నారు. ముందుగా నగరంలోని 24, 14వ వార్డుల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కార్పొరేటర్లు జకీయా అన్సారీ, కె పరమేష్, క్రాంతి, శ్రీధర్‌తో పాటు మంచాలకట్ట భాస్కర్ రెడ్డి, సత్రం రామకృష్ణుడు, రాజశేఖర్ యాదవ్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు

# ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా పరిష్కరించండి

**కర్నూలు,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను వేగవంతంగా, బాధ్యతాయుతంగా పరిష్కరి ంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియం లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి వినతులు స్వీకరించా రు. జిల్లాలో ప్రజల సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం యంత్రాంగం మరింత బాధ్యతతో పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. పిజిఆర్‌ఎస్ ద్వారా వచ్చిన ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాల న్నారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో నిర్ణీత గడువును ఎట్టి పిరిస్థితుల్లోనూ దాటకూడదని, ప్రతి శాఖ అధికారి నిర్ణీత గడువులోపే కేసులను పరిష్కరించడానికి కట్టుబడి ఉండాలని ఆదేశించారు. ప్రతి అర్జీదారుడిని నేరుగా కలిసి వారి సమస్యను పూర్తిగా అర్థం చేసుకుని సంతృప్తికరమైన సమాధానం ఇవ్వాలని సూచించారు. జిల్లా ప్రజల సమస్యలను వేగంగా నిష్పక్షపాతం గా పరిష్కరించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ పునరుద్ఘాటించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పిజిఆర్ ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ప్రజల అర్జీలున కేవలం ఫైళ్లుగా చూడకుండా, వారి సమస్యలుగా పరిగణించాలని ప్రతి కేసు పరిష్కారం ప్రజా సేవకు ప్రతిబింబంగా భావించాలని అన్నారు. అధికారులు బాధ్యత, క్రమశిక్షణ, పారదర్శకతతో తమ విధులకు కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్యతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి

# రీ ఓపెన్ కేసులను పరిష్కరించండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను వేగవంతంగా నాణ్యతగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులను కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ హాలులో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులతో కలె క్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ అర్జీల ను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు అర్జీల ఆడిట్‌ను త్వరితగతిన ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆడిట్ కేసులకు సంబంధించి 1694 కేసులు పెండింగ్‌లో ఉండగా అందులో పంచాయతీరాజ్ శాఖలో 364, విద్యుత్ శాఖలో 114, పోలీస్ శాఖలో 95, మైనారిటీ సంక్షేమ శాఖలో 43, హౌసింగ్ శాఖలో 39, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ 36, సర్వే శాఖలు 26, ఆర్‌డబ్ల్యుఎస్ 26 పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో 278మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు.



అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాజకుమారి

# పదవ తరగతి విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించాలి



విద్యార్థికి స్టడీ మెటీరియల్‌ను అందచేస్తున్న కలెక్టర్ డా.ఏ సిరి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణతతో పాస్ కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి కోరారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో గిరిజన సంక్షేమ శాఖ ఆద్వర్యంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని కర్నూలు, ఆలూరు, రాతన గ్రామాల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 64మంది పదవ తరగతి విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గిరిజన సంక్షేమ శాఖ అందించిన ఈ స్టడీ మెటీరియల్‌ను పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా అవకాశాలు, సౌకర్యాలను ఉపయోగించుకుని చదువులో రాణించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి, భవిష్యత్తులో మంచి స్థానాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఇతర అధికారులు, ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

# కోటేకల్ రోడ్డు ప్రమాదంలో మరొకరు మృతి

-చికిత్స పొందుతున్న డ్రైవర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు మండలం కోటికల్ వద్ద జరిగిన రెండు కార్లు ఢీకొన్న ఘోర ప్రమాదం లో ఐదు మంది దుర్మరణం చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ ప్రమాదంలో గాయపడిన మీనాక్షి తల్లి గంగమ్మ ( 68) కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. స్విఫ్ట్ డిజైర్ కారు డ్రైవర్ చికిత్స పొందుతున్నాడు.



# వ్యవస్థలను నిర్వీర్యం చేసిన జగన్ ప్రభుత్వం

– పింఛన్ల కోసం రూ.34 వేల కోట్లు ఖర్చు చేస్తున్న కూటమి ప్రభుత్వం

– రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న చంద్రబాబు – టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏవిఆర్ ప్రసాద్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లోని అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, అన్ని వర్గాల ప్రజలను అదోగతికి గురిచేసిందని వైసీపీకి, ఆ పార్టీ నాయకులకు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజ కవర్గ పరిశీలకులు ఏవిఆర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ ఎబినైజర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ హాజరయ్యారు. ప్రతి నెల 1వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వార్డులో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పదం వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం నడిపి స్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని సంక్షేమ ప్రభుత్వం పేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇచ్చేందుకు రూ.34 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను ఒక్కటి సైతం మంజూరు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1.8 లక్షల స్పౌజ్ పిం ఛన్లను మంజూరు చేసి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 65 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇస్తున్న రికార్డు ఘనత కూటమి ప్రభు త్వానిదే అన్నారు. కూటమి ప్రభుత్వం సారధ్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు విమర్శలు చేస్తుండటం తగదని ఏవిఆర్ ప్రసాద్ హితవు పలికారు. టీడీపీ నాయకులు నాగేశ్వర్ రావు, శ్రీను, పెద్దోడు, తిరుపతన్న, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ, పూల మాబు, కరీం, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.